# రోజూ మంచినీటి సరఫరాపై బల్దియా దృష్టి


అర్బన్ మిషన్ భగీరథలో భాగంగా ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్

- శివారు డివిజన్లలో రూ. 20 కోట్లతో నూతన పైపులైన్లు
- ఇప్పటికే ప్రారంభమైన పనులు
- వేసవిలోగా పూర్తి చేసేందుకు అధికారుల కసరత్తు

కార్పొరేషన్, డిసెంబర్ 10: నగరంలోని శివారు డివిజన్లలో మెరుగైన మంచినీటి సరఫరా చేసేందుకు మేయర్ వై సునీల్‌రావు, నగరపాలక సంస్థ కసరత్తు చేస్తున్నది. ప్రస్తుతం నగరంలో రోజూ మంచినీటి సరఫరా చేస్తున్నారు. కాగా, నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో కూడా రోజూ మంచినీటి సరఫరా చేయాలన్న లక్ష్యంతో నగరపాలక సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు నగరపాలక సంస్థకు చెందిన రూ. 20 కోట్లతో ఆయా డివిజన్లలో మంచినీటి పైపులైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయడంతో పాటు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఈ మేరకు ఆయా డివిజన్లలో మంచినీటి పైపులైన్ల పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలోని పలు డివిజన్లలో ఇప్పటికే మంచినీటి పైపులైన్ పనులు మొదలుపెట్టారు. ప్రస్తుతం నగరంలో అర్బన్ మిషన్ భగీరథ కింద రోజూ మంచినీటి సరఫరా చేస్తున్నారు. భగీరథ నీళ్లు రాని నూతన కాలనీలతో పాటు శివారు డివిజన్లలోనూ కొత్త మంచినీటి పైపులైన్ పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అయితే, పలు ప్రాంతాల్లో పాత మంచినీటి పైపులైన్లు ఉండడంతో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయి. సమయపాలన లేకపోవడంతో పాటు నీటి సరఫరాలోనూ సమస్యలు వస్తున్నాయి. మంచినీటి పైపులైన్ పనులన్నింటినీ వేసవిలోగా పూర్తి చేసి రోజూ సరఫరా చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

### రోజూ మంచినీటి సరఫరాకు చర్యలు

నగరంలో ప్రస్తుతం విలీన గ్రామాలు తప్ప అన్ని డివిజన్లలోనూ రోజూ గంట పాటు మంచినీటి సరఫరా చేస్తున్నారు. అలాగే, రాబోయే రోజుల్లో నగరంలో 24 గంటల పాటు మంచినీటి సరఫరా చేసేందుకు సైతం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రోజూ మంచినీటి సరఫరా విజయవంతంగా సాగడంతో మిగితా ప్రాంతాల్లో కూడా పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలో విలీనమైన అల్గునూర్, పద్మనగర్, ఆరెపల్లి, సీతారాంపూర్, రేకుర్తి, తీగలగుట్టపల్లి, వల్లంపహాడ్, సదాశివపల్లితో పాటు నూతనంగా వెలిసిన కాలనీల్లోనూ రోజూ మంచినీటి సరఫరా చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే రూ. 20 కోట్లతో పనులకు టెండర్లు పిలిచారు. వాటికి సంబంధించి పనులు సాగుతుండగా వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపాలిటీ స్థాయిలో ఆయా శివారు డివిజన్లలో పైపులైన్ సైజులను పెంచి నూతనంగా హెచ్‌డీ పైపులైన్లు వేస్తున్నారు.

### గడువులోగా పనుల పూర్తికి కసరత్తు

శివారు డివిజన్లలో చేపడుతున్న మంచినీటి పైపులైన్ పనులను వేసవిలోగా పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. గడువులోగా పైపులైన్ పనులను పూర్తి చేసి వేసవిలో ఆయా శివారు డివిజన్ల ప్రజలకు కూడా రోజూ అర్బన్ మిషన్ భగీరథ నీరందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ విషయంలో మేయర్ వై సునీల్‌రావు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఈ పనులు పూర్తయితే శివారు డివిజన్లలోని ప్రజలకు కూడా మంచినీటి సమస్య పూర్తిగా తీరుతుంది.

# సాయిబాబా ఆలయ కమిటీ ఎన్నిక


ఎన్నికైన సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు

చొప్పదండి, డిసెంబర్ 10: చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రం హన్మంతరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి సుధాకర్, వడ్నాల శ్రీనివాస్, కటకం మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా డోలి రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా మామిడాల వెంకటాద్రి, కొల్లూరి ఆనందం, దూస రాము, కోశాధికారిగా దండె లింగన్న, కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దూస లక్ష్మీనర్సయ్య, గుర్రం చంద్రారెడ్డి, తాటిపల్లి అంజయ్య, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, పిట్టల లచ్చయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం ఇంద్రసేనారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, నలుమాచు రామకృష్ణ, కటకం భూమయ్య, సామల రాజు, దండె రాజయ్య, చీకట్ల లచ్చయ్య, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

### వేంకటేశ్వర మణికంఠాలయ..

చొప్పదండి, డిసెంబర్10: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠాలయంలో ఆదివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొడిగె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సత్యనారాయణగౌడ్, గౌరవాధ్యక్షులుగా గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, వెంసాని రవీందర్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా బొడిగె వెంకటేశ్, ఎలిగేటి రాములు, ఎన్నం మునీందర్, మునిగాల సుధాకర్, పోతు రాజు, కార్యదర్శులుగా ఉసికె శేషు, పిట్టల సత్యం, వెల్మ విజయేందర్‌రెడ్డి, బత్తిని ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా సామల వేణు, కార్యవర్గ సభ్యులుగా మామిడాల నిరంజన్, గుర్రం సమర్‌రెడ్డి, మావురం శ్రీనివాస్, చల్ల శివ, అనుమండ్ల రాజశేఖర్, పూసాల సతీశ్, బండారి వీరమల్లు, యామ రమేశ్, మరిమడ్ల రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా కత్తి రమేశ్, నలుమాచు రామకృష్ణ, నోముల గోపాల్‌రెడ్డి, సింహాచలం హరికృష్ణ, పొరండ్ల భాస్కర్, పూసాల భూమేశ్, కట్ట సత్యం ఎన్నికయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, డిసెంబర్ 10: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం మండల కౌన్సిల్ సమావేశం మండల సహాయ కార్యదర్శి అందె చిన్నస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలు చేస్తున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు ముందుకు వెళ్తోందన్నారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించేందుకు దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు పోటీ చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మీరెడ్డి, సహాయ కార్యదర్శి అందె చిన్నస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, బూడిద సదాశివ, బోయిని పటేల్, ముద్రకోల రాజయ్య, సర్పంచులు గోలి బాపురెడ్డి, శ్రీ మూర్తి రమేశ్ పాల్గొన్నారు.

## ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, డిసెంబర్ 10: జిల్లా కేంద్రంలోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఖాదీ భవన్‌లో ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై ఈ నెల 31వ తేదీ వరకు 40% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలను ధరించి నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

# పీఆర్టీయూ తెలంగాణ జిల్లా కార్యవర్గం ఎన్నిక


శ్రీనివాస్


శ్రీనివాస్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 10: పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పాతూరి రాజి రెడ్డి పరిశీలకుడిగా, చొల్లేటి శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడిగా గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అట్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా నరహరి రామ్ రెడ్డి, కే సత్యనారాయణ రెడ్డి, కోమటి శ్రీనివాస్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా పబ్బ జ్యోతిలక్ష్మి, కే సుమ, జిల్లా ఉపాధ్యక్షులుగా కట్ట వేణుగోపాలచారి, మొగిలి శ్రీనివాస్, గజ్జెల నల్లగొండయ్య, ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా పర్వత్ షాహిన్, డీ ఇందిరాజ్యోతి, జిల్లా కార్యదర్శిగా వరుకోలు నాగరాజు, మనోహర్ రెడ్డి, రమణారెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శులుగా బీ కవిత, అరుణ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కేతిరి తిరుపతిరెడ్డి, పల్లెపాటి వేణుగోపాల్ రావు, జయేందర్ రెడ్డి, నాయకులు పులిపాక కిషన్, నర్సింగ రావు, నరుకుల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం


అయ్యప్ప పడి పూజ చేస్తున్న స్వాములు

చొప్పదండి, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని ఎన్నం శ్రీనివాస్ స్వగృహంలో చరణ్ ఆచార్యుల సమక్షంలో గొల్లపల్లి శ్రావణ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చరణ్ ఆచార్యుల వేదమంత్రాలతో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప విగ్రహాలకు పూజలు చేశారు. అయ్యప్ప విగ్రహానికి అభిషేకం నిర్వహించి, మహాపడిపూజ చేశారు. పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మహిళలకు కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగావకాశాలు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 10: కంప్యూటర్ రంగంలో గత 26 సంవత్సరాలుగా సుమారు 30 వేల మందికి శిక్షణ ఇచ్చిన స్పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మహిళలు ఉన్నత స్థాయికి చేరాలనే సదుద్దేశంతో (IT-WOMEN) నేటి మహిళ కంప్యూటర్ శిక్షణ పథకం-2003 ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సుమారు 200 మంది మహిళలకు డీసీఏ, పీజీడీసీఏ, ఎంఎస్ ఆఫీస్, టాలీ ప్రైమ్, ఫొటోషాప్, జావా, పైథాన్, ఆడియో, వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్ కోర్సుల్లో తక్కువ ఫీజుతో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం రూ. 8,000 నుంచి రూ. 20,000 వేతనంతో కూడిన ఉద్యోగాలు కల్పిస్తామని సంస్థ ఎండీ వేణు జంజిరాల తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తయిన వారు అర్హులని చెప్పారు. ఈనెల 11, 12, 13వ తేదీల్లో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరై అడ్మిషన్ పొందాలని పేర్కొన్నారు. వివరాలకు స్పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, సెల్ నంబర్ 90301 24777లో సంప్రదించాలని సూచించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 10: కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనుల వివరాలను ఆదివారం సామాజిక తనిఖీ బృందాలు సేకరించారు. దుర్శేడ్ గ్రామంలో సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించగా సర్పంచ్, ఉపసర్పంచ్, ఉపాధి హామీ తనిఖీ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు. గ్రామంలో చేపట్టిన పనుల వివరాలు చదివి వినిపించారు. కాగా, సోమవారం చేగుర్తి, మొగ్దుంపూర్, ఎలబోతారం, నగునూర్, జూబ్లీనగర్, 12న చామనపల్లి, బొమ్మకల్, చెర్లభూత్కూర్, గోపాల్‌పూర్, 14న తాహెర్ కొండాపూర్, నల్లగుంటపల్లి, ఇరుకుల్ల, బహద్దూర్‌ఖాన్‌పేట, ఫకీర్‌పేట, దుబ్బపల్లి, మందులపల్లిలో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈనెల 15న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.


చామనపల్లిలో ఉపాధిహామీ పనుల వివరాలు సేకరిస్తున్న సామాజిక తనిఖీ బృందం సభ్యులు